ప్రజాశక్తి

సోమవారం మే 6 2024 8 పేజీలు

శ్రీకాకుళం

ఎడారులను తలపిస్తున్న చెరువులు

నీటిఎద్దడితో విలవిల్లాడుతున్న మూగజీవాలు

(...8లో)

నేడు హోం ఓటింగ్

- **వినియోగించుకోనున్న 495 మంది ఓటర్లు**
- **188 బృందాల ఏర్పాటు**

ప్రజాశక్తి - శ్రీకాకుళం

సార్వత్రిక ఎన్నికలలో భాగంగా హోం ఓటింగ్ ప్రక్రియ జిల్లాలో సోమవారం జరుగనుంది. 85 ఏళ్ల పైబడిన, 40 శాతం దాటి అంగవైకల్యం ఉన్న ఓటర్లు ఇందుకు అర్హులు. జిల్లాలో ఈ కేటగిరీల్లో 32,938 మంది ఉన్నా, కేవలం 495 మంది మాత్రమే తాము ఇంటి నుంచి ఓటు వేస్తామని ఎన్నికల సంఘాన్ని కోరడంతో అధికారులు ఆయా ఏర్పాట్లు చేశారు. పోలింగ్ బూత్ నుంచే ఓటు హక్కు వినియోగించుకునేందుకు మిగిలిన వారు మొగ్గు చూపారు. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, తెలంగాణ, మిజోరాంలో గడిచిన శాసనసభ ఎన్నికల్లో ఈ హోం ఓటింగ్ విధానాన్ని ప్రవేశపెట్టారు. అది విజయవంతం కావడంతో ఇప్పుడు దేశంలో పార్లమెంట్ సహా

శాసనసభలకు జరుగుతున్న ఎన్నికలకు హోం ఓటింగ్ అవకాశాన్ని కల్పించారు. జిల్లాలో తొలి మూడు స్థానాల్లో నరసన్నపేటలో 68 మంది, ఇచ్ఛాపురంలో 65, శ్రీకాకుళంలో 53 మంది ఓటర్లు ఆయా నియోజకవర్గాల వారీగా హోం ఓటింగ్‌లో ఓటు హక్కును తొలిసారి వినియోగించుకోనున్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమాలు, 1961లోని రూల్- 27A ప్రకారం గైర్హాజరు ఓటరు'గా గుర్తించబడిన వారికి హోం ఓటింగ్ సదుపాయం అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఎన్నికల సంఘం చెప్తోంది. దీంతో 85 ఏళ్ల పైబడిన వారు, 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న వారు, కోవిడ్-19 వంటి బాధితులు, తీవ్ర అనారోగ్య బాధిత వ్యక్తులు హోం ఓటింగ్‌కు అర్హులు. ఇంటి వద్దే ఓటు వేయాలని కోరుకునే ఓటర్లు ఫారం 12-డి ద్వారా సంబంధిత (మిగతా...2లో)

85 ఏళ్లు పైబడిన ఓటర్లు	: 11,421
వికలాంగ ఓటర్లు	: 21,517
మొత్తం ఓటర్లు	: 32,938
హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్న ఓటర్లు	
85 ఏళ్లు పైబడిన వారు	: 310
వికలాంగ ఓటర్లు	: 185
మొత్తం ఓటర్లు	: 495

ఇండియా వేదికే ప్రత్యామ్నాయం

- **బిజెపి ఎపి ప్రజల వ్యతిరేకి**
- **టిడిపి, వైసిపి ఆ పార్టీతో చేతులు కలిపాయి**
- **సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్**

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

రాష్ట్ర ప్రయోజనాలకు నష్టం కలిగిస్తున్న బిజెపితో రాష్ట్రంలోని అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి చేతులు కలిపిన నేపథ్యంలో ప్రజలకు ఇండియా వేదికే సరైన ప్రత్యామ్నాయమని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ అన్నారు. నగరంలోని ఒక హోటల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

మాట్లాడుతున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్

ప్రజలను పట్టించుకోని వైసిపి, టిడిపి రాష్ట్రంలో ఉండడం విచారకరమన్నారు. ఎన్నికల్లో తమకు సీట్లు పెరుగుతాయని ఆశించిన బిజెపి, దాని మిత్రపక్షాల ఆశలను ప్రజలు పటాపంచలు చేస్తున్నారని చెప్పారు. రెండు దశల పోలింగ్ తర్వాత బిజెపి అంచనాలు తలకిందులయ్యాయన్నారు. గ్యాస్ బెలూన్‌లో గాలి అమాంతంగా పెరిగి పేలిపోయినట్లుగా బిజెపి పరిస్థితి ఉందన్నారు. ఓటమి నిరాశతో ప్రధాని మోడీ విద్వేష ప్రసంగాలు చేస్తున్నారని, ప్రత్యేకించి మైనార్టీలను లక్ష్యంగా చేసుకుని మాట్లాడడం సిగ్గుచేటు (మిగతా...2లో)

ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం

ముగ్గురు అధికారులకు నోటీసులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించిన కారణంగా ముగ్గురు ఉన్నతాధికారులపై చర్యలకు ఉపక్రమిస్తూ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. నరసన్నపేటలో శనివారం ప్రారంభమైన పోస్టల్ బ్యాలెట్ ఎన్నికల ప్రక్రియలో గందరగోళ (మిగతా...2లో)

రేపు సిఎం జగన్ రాక

ఇచ్ఛాపురంలో రోడ్‌షో

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం

ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల ఏడో తేదీన జిల్లాకు రానున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్ఛాపురం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం కూడలి వద్ద ఆరోజు రోడ్ షో నిర్వహించి ప్రసంగించనున్నారు. వైసిపి రీజనల్ డిప్యూటీ కోఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్, ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎపి మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు చింతాడ రవికుమార్, మాజీ ఎమ్మెల్యేలు పిరియా

స్థల పరిశీలన చేస్తున్న మజ్జి శ్రీను తదితరులు

సాయిరాజ్, నరేష్‌కుమార్ అగర్వాల్ తదితరులు సిఎం రోడ్ షో, హెలీప్యాడ్ కోసం స్థల పరిశీలన చేశారు. అంతకుముందు ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ నివాసంలో సమావేశమై భారీస్థాయిలో జన సమీకరణకు కసరత్తు చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో తరలివచ్చి సిఎం సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

7, 8 తేదీల్లోనూ పోస్టల్ బ్యాలెట్

శ్రీకాకుళం అర్బన్ : ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ ఒక ప్రకటనలో తెలిపారు. పిఒ, ఎపిఒ, ఒపిఒ, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి సెక్టార్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, కంట్రోల్‌రూమ్ సిబ్బంది, డ్రైవర్లు, వీడియోగ్రాఫర్లు, పోలీసు, వెబ్ కాస్టింగ్ సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొనే వారు ఈనెల 4 నుంచి 6వ తేదీ వరకు నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్‌లో ఓటు హక్కు వినియోగించుకోలేకపోయిన వారు ఈనెల 7, 8 తేదీల్లో ఆయా నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలు కల్పించినట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాల్లో ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఓటు హక్కు వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు.

నేడు వడగాలులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

జిల్లావ్యాప్తంగా సోమవారం 10 మండలాల్లో తీవ్ర వడగాల్పులు వీచే అవకాశముందని కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆమదాలవలస, బూర్జ, హిరమండలం, జలుమూరు, ఎల్ఎన్‌పేట, పాతపట్నం, పొందూరు, సారవకోట, సరుబుజ్జిలి, టెక్కలి మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందన్నారు. జిల్లాలో (మిగతా...2లో)

రెండో రోజు 10,488 మంది ఓటేశారు

ఎచ్చెర్ల : వైసిపి, కూటమి నాయకుల మధ్య వాగ్వాదం

- **సాఫీగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్**
- **ఎచ్చెర్లలో ఇరు పార్టీల మధ్య వాగ్వాదం**
- **పలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్**

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి, ఎచ్చెర్ల

జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రశాంతంగా సాగింది. నరసన్నపేటలో ఈనెల నాలుగో తేదీన బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియలో చోటుచేసుకున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకుని అధికారులు పలు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉద్యోగులు అధిక సంఖ్యలో కేంద్రాలకు (మిగతా...2లో)

నేడు హోం ఓటింగ్

నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన ఐదు రోజుల్లోగా దరఖాస్తు సమర్పించాల్సి ఉంటుంది. ఆ తర్వాత బూత్ లెవల్ అధికారులు 'గైర్హాజరీ ఓటర్ల' ఇళ్లకు వెళ్లి ఫారం 12-డి డెలివరీ చేస్తారు. వారి సమ్మతిని తీసుకున్న అనంతరం బిఎల్ఒలు రిటర్నింగ్ అధికారికి ప్రతిపాదనలు పంపిస్తారు. పారదర్శకత కోసం ఇంటి నుంచే ఓటు వేయడానికి ఆప్షన్ ఎంచుకున్న ఓటర్లందరి జాబితాను ఆ నియోజకవర్గం నుంచి పోటీ చేసే అభ్యర్థులకు అందజేస్తారు.

188 బృందాలు ఏర్పాటు

హోం ఓటింగ్ కోసం జిల్లాలో 188 ప్రత్యేక బృందాలను నియమించారు. ఒక్కో బృందంలో ముగ్గురు అధికారులు (పోలింగ్ ఆఫీసర్, బూత్ లెవల్ ఆఫీసర్, ఎపిఒ), వీడియోగ్రాఫర్, మైక్రో అబ్జర్వర్, సెక్టార్ ఆఫీసర్ ఉంటారు. పోటీ చేస్తున్న అభ్యర్థుల ఏజెంట్లు, మీడియా సమక్షంలో హోం ఓటింగ్ పూర్తి చేస్తారు. తర్వాత హోం ఓటింగ్ బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపరుస్తారు. సాధారణ ఓట్ల లెక్కింపు రోజునే ఆయా ఓట్లతో హోం ఓటింగ్ ఓట్ల లెక్కింపు కూడా జరుగుతుంది. జిల్లాలో 495 మంది మాత్రమే ఓట్లు ఉండడంతో ఒక్కరోజులోనే ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్ ఇప్పటికే ఆయా అధికారులను ఆదేశించారు.

ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం

పరిస్థితులకు తావిచ్చిన కారణంగా వారికి షోకాజ్ నోటీసులు ఇచ్చారు. 24 గంటల్లో నోటీసులపై స్పందించి వివరణ ఇవ్వాలని ఆదేశించారు. నరసన్నపేట రిటర్నింగ్ అధికారి రామ్మోహనరావు, మెప్మా పీడీ, పోస్టల్ బ్యాలెట్ ఫెసిలియేషన్ సెంటర్ ప్రత్యేక అధికారి కిరణ్ కుమార్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, సారవకోట తహశీల్దార్ భాగ్యలక్ష్మి షోకాజ్ నోటీసులు అందుకున్న వారిలో ఉన్నారు.

నేడు వడగాలులు

ఆమదాలవలస మండలంలో ఆదివారం 45.2 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైనట్లు తెలిపారు. ఆరు మండలాల్లో వడగాల్పులు వీచాయన్నారు. వీలైనంత వరకు ఉదయం 11 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రజలు ఇంట్లోనే ఉండాలని తెలిపారు.

10,488 మంది ఓటేశారు

తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటింగ్ అనంతరం పోస్టల్ బ్యాలెట్ బాక్సులకు సీల్ వేసి అభ్యర్థుల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్‌రూమ్‌కు తరలించారు. జిల్లాలోని పది ఫెసిలిటేషన్ కేంద్రాల్లో నిర్వహించిన ఓటింగ్‌లో మొత్తం 10,488 మంది ఓటు హక్కు ఉపయోగించుకున్నారు. ఇచ్ఛాపురంలో 956, పలాసలో 934, టెక్కలిలో 1528, పాతపట్నంలో 1311, శ్రీకాకుళంలో 2059, ఆమదాలవలసలో 1397, ఎచ్చెర్లలో 851, నరసన్నపేటలో 1452 మంది ఓటు వేశారు.

ఎచ్చెర్ల ఫెసిలిటేషన్ కేంద్రం సమీపంలో ప్రచారం సాగిస్తున్న నేపథ్యంలో వైసిపి, టిడిపి శ్రేణుల మధ్య స్వల్ప వివాదం చోటుచేసుకుంది. టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు ఎచ్చెర్ల జెడ్‌పిటిసి బల్లాడ హేమమాలినిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారంటూ వైసిపి కార్యకర్తలు ఆరోపించారు. కూటమి కార్యకర్తలు అదే పనిగా వ్యాఖ్యలు చేయడంతో ఆమె భర్త మాజీ ఎంపిపి జనార్థన్‌రెడ్డి, ఇతర నాయకులు వారిని నిలదీశారు. జె.ఆర్ పురం సిఐ జి.రామచంద్రరావు, ఎచ్చెర్ల ఎస్ఐ చిరంజీవి జోక్యం చేసుకుని ఇరు పార్టీల వారిని మందలించడంతో వివాదం సద్దుమణిగింది. అనంతరం కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన పార్టీల టెంట్లను పోలీసులు తొలగించారు.

పలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్ స్వయంగా పర్యవేక్షించారు. టెక్కలిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పలాస ప్రభుత్వ పాఠశాల, నరసన్నపేట డిగ్రీ కళాశాలల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ తీరును పరిశీలించారు.

ఇండియా వేదికే ప్రత్యామ్నాయం

అన్నారు. దేశ చరిత్రలో ఏ ప్రధాని ఇలా మాట్లాడడం ఎప్పుడూ చూడలేదన్నారు. ప్రజాప్రాతినిధ్య చట్టం, దేశ చట్టాలను ఉల్లంఘిస్తున్న మోడీపై ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేసినా కనీసం ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని చెప్పారు. కర్నాటకలో సెక్స్ కుంభకోణంలో సిట్టింగ్ ఎంపీ పాత్ర ఉందని బిజెపి, జెడిఎస్ నాయకులకు తెలిసినా, మోడీ అటువంటి వ్యక్తి కోసం ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగాన్ని, మతతత్వ రాజకీయాలను, రాజ్యాంగాన్ని రక్షించుకోవాలంటే బిజెపి, ఆర్ఎస్ఎస్‌ను ఓడించాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందన్నారు. దేశంలో బ్రైర్ పంక్చర్ అయిన బిజెపికి, రాష్ట్రంలో చంద్రబాబు స్టెపినీలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగ వ్యతిరేక పార్టీ బిజెపితో టిడిపి ప్రత్యక్షంగా, వైసిపి పరోక్షంగా పొత్తు పెట్టుకున్నాయన్నారు. బిజెపి తీసుకొచ్చిన రైతు, కార్మిక వ్యతిరేక బిల్లులకు ఓటు వేసిన వైసిపి ఎంపీలు రాష్ట్ర ప్రయోజనాలు, ప్రత్యేక హోదాపై నోరు మెదపకుండా నోటికి ఫెవికాల్ పెట్టుకున్నారని విమర్శించారు.

విభజన చట్టం అమలు చేయకుండా మోసం

బిజెపి అధికారంలోకి వచ్చి పదేళ్లు గడుస్తున్నా, విభజన చట్టం అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.నర్సింగరావు విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకపోవడంతో పరిశ్రమలు రావడం లేదని, దీంతో వెనుకబడిన శ్రీకాకుళం జిల్లాలో వలసలు మరింత పెరిగాయన్నారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమలేవీ ఏర్పాటు చేయకపోగా, విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను సైతం బిజెపి ప్రభుత్వం అమ్మేయాలని చూస్తోందన్నారు. ఎన్నికల్లో బిజెపి కూటమి, నిరంకుశ వైసిపిని ఓడించి ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

జిల్లాలో అణు బాంబు పెడుతున్నారు

గుజరాత్‌లోని మిథిమిర్ధి వద్ద ఏర్పాటు చేయాల్సిన ప్రమాదకర అణువిద్యుత్ కేంద్రాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కొవ్వాడలో ఏర్పాటు చేస్తోందని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు విమర్శించారు. కొవ్వాడలో అణువిద్యుత్కేంద్రం ఏర్పాటు చేయడమంటే జిల్లాలో అణుబాంబు పెట్టడమేనన్నారు. జిల్లాలో వంశధార రిజర్వాయరు పూర్తి చేయకుండా వైసిపి, టిడిపిలు నిర్లక్ష్యంగా వ్యవహరించాయని విమర్శించారు. ఆఫ్‌షోర్ రిజర్వాయర్ ప్రారంభించి పదేళ్లు గడిచినా 13 కిలోమీటర్లు కాలువ తవ్వలేకపోయారని చెప్పారు. జీడి మద్దతు ధర లేక రైతులు తీవ్ర దోపిడీకి గురవుతున్నారని విమర్శించారు. సమావేశంలో సిపిఎం నాయకులు బి.కృష్ణమూర్తి, కె.నాగమణి పాల్గొన్నారు.

FORMAT C-1

(FOR CANDIDATE TO PUBLISH IN NEWSPAPERS, (TV) DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs.Union of India & Anr.)

Name and address of candidate : **Duvvada Srinivas, S/o.Late Krishna Murty, 1-291, Venkateswara Colony, Tekkali Post, Tekkali town & Mandal, Srikakulam Dist, A.P. - 532201.**

Name of Political Party : **YUVAJANA SHRAMIKA RYTHU CONGRESS PARTY (YSRCP)**

(Independent candidates should write ''Independent'' here)

Name of Election : **GENERAL ELECTIONS HOM/ APLA - 2024.**

Name of Constituency : **03 - TEKKALI ASSEMBLY CONSTITUENCY.**

I, DUVVADA SRINIVAS (Name of Candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

	Pending criminal cases		Details about cases of conviction for criminal offences		
Sl. No.	Name of Court	Case No.and Status of case	Section(s) of Acts Concerned and brief description of offense(s)	Name of Court & Date (s) of order (s)	Description of Offense (s) & punishment imposed
1	Before The Hon'ble Asst. Sessions Judge Court, Tekkali	Cr.No.12/11 Numbered as S.C. No.124/2018, pending with Naupada Police Station, Santhabommali Mandal, Srikakulam Dist. Status of Case : For Framing of Charges	Sec. 147, 148, 307, 332, 353, 120-B, r/w sec.149 IPC. Sec.3&5 of PDP Act. and Under Sec.7(1) (d) of Criminal Amendment Act.	Not Applicable	Not Applicable
2	Before The Hon'ble Asst. Sessions Judge Court, Tekkali	Cr.No.4/11 Numbered as S.C. No.82/2019, pending with Santhabommali Police Station, Santhabommali Mandal, Srikakulam Dist. Status of Case: For Framing of Charges.	Sec. 147, 148, 353, 341, 506, 120-B, 307 IPC r/w. Sec.149 IPC. Sec.3&5 of PDP Act. And Under Sec. 7(1) (d) of Criminal Amendment Act.	Not Applicable	Not Applicable
3	Before The Hon'ble Asst. Sessions Judge Court, Tekkali	Cr.No.16/11 Numbered as S.C. No.24/2020, pending with Naupada Police Station, Santhabommali Mandal, Srikakulam Dist. Status of Case: For Framing of Charges.	Sec. 147, 148, 188, 307, 332, 353, 120-B, 435, 436 r/w Sec.149 IPC. Sec.3 of PDP Act.	Not Applicable	Not Applicable
4	Before The Hon'ble Judicial First Class Magistrate Court, Kotabommali.	Cr.No.17/11 Numbered as P.R.C.No.. 11/2017, pending with Naupada Police Station, Santhabommali Mandal, Srikakulam Dist. Status of Case: For committal to the sessions court.	Sec. 147, 148, 188, 307, 332, 353, IPC, r/w sec.149 IPC Sec.3 of PDP Act.	Not Applicable	Not Applicable
5	Before the Subdivisional Magistrate, Parlakhimidi, Gajapathi Dist, Odisha.	2(c) C.C.No.9/10 pending with Mines Office, Parlakhimidi, Gajapathi Dist, Odisha.	Under Sec.22 of M.M (D&R) Act.1957 & rule 68-1 (ii) OMMC, Rule 2004.	Not Applicable	Not Applicable

తరువాయి 3 పేజీలో..

6	Special Judge Vigilance, Berhampur, Gajapathi Dist, Odisha	2వ పేజీ తరువాయి G.R.No.37/12 of Vigilance Berhampur.	Under Sec.13(2) r/w 13(1) P.C. Act. And Sec. 420, 468, 120-B IPC.	Not Applicable	Not Applicable

In the case of election of Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

SD/- DUVVADA SRINIVAS
TEKKALI ASSEMBLY CONTITUENCY -03

బెల్లం ఊటలు ధ్వంసం

మెళియాపుట్టి: మండలంలోని ఎం.సి.పి.కొత్తూరులో టెక్కలి సెబీ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం, పలాస డిటిఎఫ్ సిబ్బంది సంయుక్తంగా ఆదివారం సారా తయారీ స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 1800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేయగా, 45 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం గ్రామస్తులకు నాటు సారా తయారీ వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. సారా తయారీ మానుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సెబి సిఐ జి.రాజశేఖర్‌నాయుడు, డిటిఎఫ్ సిఐ పి.రామచంద్ర కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌కు పోటెత్తారు

ఓటింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నిక అధికారి మనజీర్ జిలానీ సమూన్

టెక్కలి : పోలింగ్ కేంద్రాన్ని సందర్శిస్తున్న కలెక్టర్

ఇచ్ఛాపురం : సిరా చుక్కను చూపిస్తున్న ఉద్యోగులు

ప్రజాశక్తి- టెక్కలి

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా విధులు నిర్వర్తించే ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ఆదివారం రెండో రోజు కొనసాగింది. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న ఈ పోస్టల్ ఓటింగ్ కోసం ఆదివారం ఎపిఒలుగా విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు, ఆరోగ్యశాఖ, అంగన్వాడీలు రావడంతో ఓటింగ్ కేంద్రాలు కిటకిటలాడాయి. టెక్కలి నియోజకవర్గ పరిధిలోని టెక్కలి, నందిగాం, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాలకు చెందిన ఉద్యోగులు రావడంతో డిగ్రీ కళాశాల్లో నాలుగు ఓటింగ్ కేంద్రాల్ని ఏర్పాటు చేశారు. అయితే కొన్ని ఓటింగ్ కేంద్రాల్లో ఓటర్లు సంఖ్య తక్కువగా ఉండడంతో అవి సాధారణంగా ఉన్నారు. రెండు కేంద్రాల్లో మాత్రం ఓటర్లు పోటెత్తడంతో గదులు కిక్కిరిసిపోయాయి. ఎండ వేడిమి అధికంగా ఉండడంతో గదుల్లో గాలి లేకపోవడంతో ఓటింగ్‌కి వచ్చే ఉద్యోగులు ఉక్కపోతతో అతలాకుతలమయ్యారు. ఓటింగ్ కేంద్రాలకు వచ్చే ఉద్యోగులతో పాటు సహచరులూ రావడంతో రద్దీ ఏర్పడింది. ఉదయం 9 గంటలకు ప్రారంభం సమయం నాటికే ఉద్యోగులు తాకిడి పెరిగింది. పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై చాలా మంది ఉత్సాహాన్ని ప్రకటించడంతో ఓటింగ్ కేంద్రం రద్దీగా మారింది.

కలెక్టర్ పరిశీలన

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ విధానాన్ని జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్ పరిశీలించారు. ఎక్కడా ఎటువంటి ఘటనలు జరుగుకుండా తీసుకున్న చర్యలపై, ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. కాగా, ఆదివారం ఓటింగ్ కేంద్రం వద్ద గట్టి పటిష్ట చర్యలు తీసుకోవడం గమనార్హం. కళాశాల ప్రధాన గేట్ వద్ద ఓటు ఉన్న ఉద్యోగిని మాత్రమే పంపించే విధంగా చర్యలు తీసుకున్నారు. అలాగే ఓటింగ్ కేంద్రం వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

పలాస : పలాస ప్రభుత్వన్నత పాఠశాలలో రెండు రోజులుగా జరుగుతున్న ప్రభుత్వ ఉద్యోగుల పోస్టల్ బ్యాలెంట్ పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి మనజీర్ జిలానీ సమూన్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని మౌలిక సదుపాయాలు కల్పించారా? లేదా? ఇప్పటి వరకు ఎంత శాతం పోస్టల్ బ్యాలెంట్ జరిగింది తదితర అంశాలను ఎన్నికల అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోస్టల్ బ్యాలెంట్ పోలింగ్ కేంద్రాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పక్కన ఉన్న జూనియర్ కళాశాలలోని ఇవిఎంలను పరిశీలించారు. ఇవిఎంలు పని చేస్తున్నాయో? లేదో? అడిగి తెలుసు కున్నారు. ఆయనతో పాటు ఆర్‌డిఒ భరత్ నాయక్, తహ శీల్దార్లు ఎన్.ఎస్.వి.ఎస్.నాయుడు, ఎం.సురేష్ ఉన్నారు.

935 ఓట్లు పోల్

పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌లో రెండో రోజు 935 ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారి ఎం.సురేష్ తెలిపారు. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉద్యోగులు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకున్నారు. ఓట్లు వేసేందుకు ప్రభుత్వ అధికారులు పడిగాపులు కాశారు. పోలింగ్ కేంద్రం వద్ద గట్టి బందోబస్తును పోలీసులు నిర్వహించారు. రెండో రోజు పోలైన పోస్టల్ బ్యాలెట్ బాక్సులను అభ్యర్థుల ప్రతినిధుల సమక్షంలో సీల్ చేసి, స్ట్రాంగ్ రూమ్‌కు తరలించారు.

ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ రెండో రోజు ప్రశాంతంగా కొనసాగింది. స్థానిక మున్సిపల్ బాలికోన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కేంద్రాల వద్ద నాలుగు మండలాలకు చెందిన ప్రభుత్వం ఉద్యోగులు తమ ఓటును సద్వినియోగం చేసుకున్నారు. రెండో రోజు ఆదివారం జరిగిన పొలింగ్ వివరాలు ఇలా ఉన్నారు. ఇచ్ఛాపురం 242, కవిటి 199, కంచిలి 196, సోంపేట 318 ఓట్లు పోలయ్యాయి.

నరసన్నపేట: పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పోలింగ్ నిర్వాహణ సక్రమంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్ ఆదేశించారు. స్థానిక నరసన్నపేట జూనియర్ కళాశాలలో నిర్వహించిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఓటర్లు క్యూలైన్లలో ఉండేటట్లు చూసుకోవాలి, ఒకేసారి ఎక్కువ మంది పోలింగ్ బూత్‌లోకి వెళ్లకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్ఒ రామ్మోహన రావు, సిఐ ప్రసాదరావు, ఎస్ఐ అశోక్‌బాబు పాల్గొన్నారు.

ఆమదాలవలస: పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద నిర్వహిస్తున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కేంద్రంలో ఉద్యోగులు ఓట్లు వేయడానికి ఇబ్బందులను ఎదుర్కొన్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా ఎన్నికల అధికారి గణాంకాల ప్రకారం సుమారు 2,300 మంది ఉద్యోగులు ఈ పోలింగ్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో పాల్గొనాల్సి ఉంది. అయితే

పోలాకి : పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

ఆమదాలవలస : ఎండలోనే నిల్చొని ఓటింగ్‌లో పాల్గొన్న ఉద్యోగులు

మొదటి రోజు 988 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటువేయగా రెండవ రోజు ఆదివారం 1397 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ విధానంలో ఓటును వినియోగించుకున్నారు. అయితే స్థానిక జూనియర్ కళాశాల ముఖద్వారం వద్ద విశాలమైన ప్రాంతం లేకపోవడం, అంతంత మాత్రమే శామీయానాలు వేయడంతో ఒకేసారి ఉద్యోగులు ఓటు వేయడానికి రావడంతో ఎండలో క్యూ లైన్‌లో నిలబడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ విధానాన్ని పరిశీలించడానికి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు అదే ప్రాంతానికి చేరుకోవడంతో ఆ ప్రాంతమంతా గందరగోళ పరిస్థితి ఏర్పడింది. ఏదిఏమైనప్పటికీ పోలింగ్ కేంద్రాల్లో కూర్చొని ప్రజలతో ఓట్లు వేయించే పోలింగ్ సిబ్బంది ముందుగా వేస్తే పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ విధానంలో ఇటువంటి ఇబ్బందులు ఎదుర్కొనడం, మే 13న గ్రామీణ ప్రాంతాల్లో జరగనున్న ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద భారీ స్థాయిలో ఉన్న ఎండ తీవ్రతను తలుచుకుంటూ ఇప్పటి నుండే ఓటర్లు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

టిడిపిలో చేరిన మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్

ప్రజాశక్తి- పలాస

రాష్ట్ర మంత్రి సీదిరి అప్పలరాజు తన అనుచరులు, నమ్మిన వారికే మోసం చేస్తున్నారని, అటువంటి వ్యక్తి పలాస నియోజకవర్గాన్ని ఏమి అభివృద్ధి చేశారని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీష అన్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో 10 వార్డులో ఆదివారం సాయంత్రం పలాస మున్సిపల్ చైర్‌పర్సన్ కోట్ని లక్ష్మి, దుర్గా ప్రసాద్‌తో పాటు పలువురు వైసిపి నాయకులు గౌతు శిరీష సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పలాస నియోజకవర్గం అభివృద్ధి కన్నా... కొండలు, గుట్టలు, వాగులు, వంకలు ఆక్రమించేందుకే ప్రాధాన్యత ఇచ్చారని ఆరోపించారు.

మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో తాగునీరు సరఫరా చేయలేని పరిస్థితుల్లో మంత్రి ఉన్నారని ఎద్దేవా చేశారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే మున్సిపాలిటీకు తాగునీరు అందిస్తామన్నారు. రైల్వే వంతెన పూర్తి చేసి ప్రజలకు అందిస్తామన్నారు. అనంతరం కోట్ని లక్ష్మి, దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ మంత్రి సీదిరి అప్పలరాజు పలాస నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేస్తారని ఆయనతో గత ఎన్నికల్లో పనిచేశానని అన్నారు. తీరా చూస్తే అభివృద్ధి చేయకపోగా నన్ను, నా మనుషులకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. గౌతు శిరీష అభివృద్ధి చేస్తారని నమ్మి టిడిపిలో చేరానని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, బి.నాగరాజు, సప్ప నవీన్, టంకాల రవి శంకర్ గుప్తా, మల్లా శ్రీనివాసరావు, చిలకమ్మ పాల్గొన్నారు.

శిరీష సమక్షంలో టిడిపిలో చేరిన కోట్ని లక్ష్మి

టిడిపితోనే అభివృద్ధి, సంక్షేమం

ప్రజాశక్తి- శ్రీకాకుళం రూరల్

టిడిపితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని మాజీ ఎంపిపి గొండు జగన్నాథరావు అన్నారు. మండలం నైర పంచాయతీ చల్లపేట, తండ్యాంవలస పంచాయతీ తండ్యాం వలసలో నిర్వహించిన ప్రజాగళం బాబు సూపర్ సిక్స్ పథకాల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను, ఉమ్మడి మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, జగన్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొరవడ్డాయని, పేదల బతుకులు దయనీయంగా మారాయన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం ఎన్‌డిఎను ఆదరించాలని కోరారు. ఎంపి అభ్యర్థిగా రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థిగా గొండు శంకర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆమదాలవలస : రాష్ట్ర భవిష్యత్‌ను అంధకారంలోకి నెట్టి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన ఘనత సిఎం జగన్ రెడ్డికే దక్కిందని మాజీ మున్సిపల్ చైర్మన్ తమ్మినేని గీత అన్నారు. పురపాలక సంఘంలోని 20వ వార్డు వెంగళరావు కాలనీలో టిడిపి నాయకులతో కలిసి సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల వలన ప్రజలకు చేకూరే లబ్ధిని మహిళలకు వివరించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు రెడ్డి గౌరీ, తమ్మినేని విద్యాసాగర్, రెడ్డి రాంబాబు, నాగళ్ల మురళీధర్, గురుమూర్తి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

బూర్జ: మండలం డొంకలపర్తలో బాబూ ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి పోస్టర్లు పంపిణీ చేశారు. టిడిపి, జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టబోయే సూపర్‌సిక్స్ పథకాలను వివరించారు. ప్రచార కార్యక్రమంలో కత్తెర అశోక్, అంబిలి గణపతిరావు, జడ్డు కృష్ణ, జడ్డు చిన్నం నాయుడు, బి.తోటన్న నాయుడు, గుమ్మడి రామి నాయుడు, కుప్పుల బాల, జడ్డు నారాయణరావు, అప్పారావు, టెంకాల బెనర్జీ, భాస్కరరావు, త్రినాథరావు, నాయకులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్ : ప్రచారం చేస్తున్న జగన్నాథరావు

శాసన వారసులు

జిల్లా రాజకీయాలు వైవిధ్యం. ఏ నాటి నుంచో వారసత్వ కుటుంబాల ఎన్నికల పోరు సంప్రదాయంగా కొనసాగుతోంది. జిల్లాలో ఎన్నో కుటుంబాలకు రాజకీయ చరిత్ర ఉంది. కొన్ని కుటుంబాల నుంచి ఆ నాడే వారసులను రాజకీయాల్లోకి దింపగా ప్రజలూ ఆదరించి అక్కున చేర్చుకున్నారు. జిల్లాలో ఎన్నో కుటుంబాల నుంచి తండ్రుల తరువాత కుమారులూ ఎమ్మెల్యేలుగా గెలిచారు. కొందరు మంత్రులూ అయ్యారు. ఈ అరుదైన అవకాశం ఆయా కుటుంబాల వారికే దక్కింది. జిల్లాలో వారసత్వ రాజకీయాలు చేసిన వారి వివరాలను తెలుసుకుందాం.



వారసత్వ రాజకీయాలకు కేరాఫ్ బొడ్డేపల్లి...



అమదాలవలస: జిల్లా రాజకీయ చరిత్రలో బొడ్డేపల్లి రాజగోపాలరావు కుటుంబానికి ప్రత్యేక చరిత్ర ఉంది. జిల్లాలో కళింగ సామాజిక తరగతికి చెందిన బొడ్డేపల్లి రాజగోపాలరావు తనదైన శైలిలో రాజకీయాల్లో కీర్తి సాధించారు. 1952 లోక్‌సభ ఏర్పాటు నుంచి మొదటిసారిగా జిల్లాలో స్వతంత్ర అభ్యర్థిగా ఎంపీ స్థానానికి పోటీ చేసి గెలుపొందారు. 1957, 1962, 1971, 1977, 1980 సంవత్సరాల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి మొత్తంగా ఆరుసార్లు పార్లమెంట్ అభ్యర్థిగా గెలిచిన ఘనత జిల్లాలో ఒక రాజగోపాలరావుకే దక్కింది. ఆమదాలవలసలో సహకార చక్కెర కర్మాగారం, హిరమండలం మండలంలో వంశధార నదిపై గొట్టా వద్ద బ్యారేజీ నిర్మాణం వంటి పనులు ఈయన హయాంలోనే సాగింది. అనంతరం ఈ కుటుంబం నుంచే రాజగోపాలరావు తమ్ముడు ఆమదాలవలస మొట్టమొదట నగరపాలక సంస్థ అధ్యక్షులుగా 1984లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాజగోపాల్‌రావు కుమారుడు చిట్టిబాబు 1989లో తమ్మినేని సీతారాంపై శాసనసభ స్థానానికి పోటీ చేసి ఓటమి చవిచూశారు. 1994లో బొడ్డేపల్లి సత్యవతి సీతారాంపై శాసనసభ స్థానానికి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అనంతరం 2004, 2009లో రెండు పర్యాయాలు బొడ్డేపల్లి సత్యవతి శాసనసభ సభ్యురాలిగా ఆమదాలవలస నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించారు. మొట్టమొదటి మహిళా ఎమ్మెల్యేగా చరిత్ర సృష్టించారు. 2014, 2019లో త్రిముఖ పోటీలో కాంగ్రెస్ పార్టీ తరపున శాసన సభ్యురాలుగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. ఈ ఎన్నికల్లో ఆమె దూరంగా ఉన్నారు.

గౌతు లచ్చన్న, శివాజీ వారసురావిగా..

పలాస: రాష్ట్ర రాజకీయాల్లో సర్దార్ గౌతు లచ్చన్న, గౌతు శ్యామసుందర శివాజీలది విశిష్టమైన శైలి. లచ్చన్న 1952, 1957 ఎన్నికల్లో సోంపేటలో కృషికర్ లోక్ పార్టీ నుంచి పోటీ చేసి గెలుపొందారు. 1962, 1967 ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించారు. 1972 ఎన్నికల్లో ఓటమి చెందడంతో జనతా పార్టీలో చేరారు. 1978లో జనతా పార్టీ నుంచి పోటీ చేసి గెలుపొందారు. 1983లో లోకదళ్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. 1985లో తనయుడు గౌతు శ్యామసుందర శివాజీని రాజకీయ ఆరంగ్రేటం చేశారు. 1985లో గెలుపొందిన శివాజీ 1989లో టిడిపి రెబల్‌గా పోటీ చేసి విజయం సాధించారు. 1994, 1999, 2004 ఎన్నికల్లో సోంపేట నియోజకవర్గంలో టిడిపి నుంచి పోటీ చేసి గెలుపొందారు. 2009లో నియోజకవర్గ పునర్విభజన కావడంతో కొత్తగా ఏర్పడిన పలాస నియోజకవర్గంలో టిడిపి నుంచి పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జుత్తు జగన్నాయకులు చేతిలో ఓటమి చెందారు. 2014లో పలాస నియోజకవర్గంలో టిడిపి నుంచి పోటీ చేసి వైసిపి అభ్యర్థి వజ్జ బాబూరావుపై విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో ఆయన కుమార్తె గౌతు శిరీష పోటీ చేసి మంత్రి సీదిరి అప్పలరాజు చేతిలో ఓటమి పాలయ్యారు. ప్రస్తుతం గౌతు శిరీష ఎన్నికల బరిలో నిలిచారు.

1999, 2004 ఎన్నికల్లో సోంపేట నియోజకవర్గంలో టిడిపి నుంచి పోటీ చేసి గెలుపొందారు. 2009లో నియోజకవర్గ పునర్విభజన కావడంతో కొత్తగా ఏర్పడిన పలాస నియోజకవర్గంలో టిడిపి నుంచి పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జుత్తు జగన్నాయకులు చేతిలో ఓటమి చెందారు. 2014లో పలాస నియోజకవర్గంలో టిడిపి నుంచి పోటీ చేసి వైసిపి అభ్యర్థి వజ్జ బాబూరావుపై విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో ఆయన కుమార్తె గౌతు శిరీష పోటీ చేసి మంత్రి సీదిరి అప్పలరాజు చేతిలో ఓటమి పాలయ్యారు. ప్రస్తుతం గౌతు శిరీష ఎన్నికల బరిలో నిలిచారు.

కలమట...

హిరమండలం: పాతపట్నం నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థి కలమట మోహనరావు జనతాపార్టీ అభ్యర్థి ఎల్.లక్ష్మణరావుపై 19,935 ఓట్ల తేడాతో 1978లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1983లో కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసి టిడిపి అభ్యర్థి నాయుడుపై ఓటమి చవిచూశారు. 1989, 1994, 1999, 2004 సంవత్సరాల్లో టిడిపి తరపున ఎమ్మెల్యే బరిలో నిలిచి గెలుపొందారు. ఆయన కుమారుడు కలమట వెంకటరమణ 2009లో టిడిపి తరపున కాంగ్రెస్ అభ్యర్థి శత్రుచర్ల విజయరామరాజుపై ఓటమి చవిచూశారు. 2014లో వైసిపి తరపున కలమట వెంకటరమణ టిడిపి అభ్యర్థి శత్రుచర్లపై విజయం సాధించారు. 2019లో టిడిపి తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసి రెడ్డి శాంతి చేతిలో ఓటమి పాలయ్యారు.

పాతపట్నం : ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పాలవలస రాజశేఖరం తండ్రి పాలవలస సంగనాయుడు, తల్లి రుక్మిణమ్మ ఇద్దరూ ఎమ్మెల్యేలుగా పనిచేశారు. వారు వారసత్వంతో వచ్చిన పాలవలస రాజశేఖరం 1970లో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా వీరఘట్టం మండలం నీలానగరం సర్పంచ్‌గా ఎన్నికై సమితి అధ్యక్షులుగా కూడా పనిచేశారు. 1974లో జిల్లా పరిషత్ అధ్యక్షులుగా, 1976 నుంచి 82 వరకు రాజ్యసభ సభ్యులుగా, 1994 నుంచి 99 వరకు ఉణుకూరు ఎమ్మెల్యేగా, 2006 నుంచి 2012 వరకు జిల్లా పరిషత్ చైర్మన్‌గా పనిచేశారు. ఈయన కుమార్తె రెడ్డి శాంతి 2014లో శ్రీకాకుళం వైసిపి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి, ఓటమి చవిచూశారు. 2019 ఎన్నికల్లో పాతపట్నం ఎమ్మెల్యేగా గెలుపొందారు. ప్రస్తుతం పాతపట్నం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్నారు.

శ్రీకాకుళం : కింజరాపు ఎర్రన్నాయుడు 1996లో తొలిసారి ఎంపీగా టిడిపి తరపున ఎన్నికయ్యారు. 1998, 1999, 2004లో ఎంపీగా పని చేశారు. 1983, 85 సంవత్సరాల్లో హరిశ్చంద్రపురం నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1989 తిరువాత 94లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1985లో టిడిపి రెబల్ అభ్యర్థిగా గెలుపొందారు. 2009లో ఎంపీగా పోటీ చేసి ఓటమి చవిచూశారు. ఎమ్మెల్యే వారసునిగా కింజరాపు అచ్చెన్నాయుడు టెక్కలి బరిలో ఉండగా, ఎంపీ వారసునిగా ఆయన కుమారుడు రామ్మోహన్‌నాయుడు వచ్చారు. 2014, 2019 ఎన్నికల్లో ఆయన వారసుడు కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఎంపీగా గెలుపొందారు. 2024 ఎన్నికల్లో టిడిపి తరపున ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచారు.

ఎచ్చెర్ల : ఎచ్చెర్ల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 1983 నుంచి 1999 వరకు వరుసగా ఐదుసార్లు కావలి ప్రతిభాభారతి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఎన్‌టిఆర్, చంద్రబాబు కేబినెట్‌లో మంత్రిగా, శాసనసభ స్పీకర్‌గా పనిచేశారు. ఆమె తండ్రి కొత్తపల్లి పున్నయ్య పొందూరు, విజయనగరం జిల్లా చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గాలకు తొలినాళ్లలో ఎమ్మెల్యేగా వ్యవహరించారు. ఎమ్మెల్యేగా ఉంటూనే శ్రీకాకుళం జెడ్‌పి వైస్ చైర్మన్‌గా కూడా పనిచేశారు. ఎమ్మెల్యేగా ఉండగానే జిల్లా జడ్జిగా ఎన్నికయ్యారు.

రెడ్డి శాంతి రోడ్ షో

ప్రజాశక్తి- కొత్తూరు

సిఎం జగన్మోహన్‌రెడ్డితోనే సంక్షేమ, అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని గరండి, ఆర్.కె.పురం, మదనాపురం, పాతపాడు, నివగాం, వసప, కుంటిభద్ర గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్డు షో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశానని, మళ్లీ అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ సారిపిల్లి ప్రసాదరావు, జెడ్‌పిటిసి కె.భాగ్యవతి, ఎంపిపి సవర సావిత్రి, పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, సర్పంచ్‌లు బోర సింహాద్రినాయుడు, కుంచాల రత్నాలు, ఎ.నాగేశ్వర రావు, బి.శ్రీను పాల్గొన్నారు.

రోడ్ షో నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

అన్ని తరగతుల అభ్యున్నతికి కృషి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

పట్టుశాలి కుటుంబాలకు తాను అండగా నిలుస్తానని, ఈ ఎన్నికల్లో తనను ఆదరించి అవకాశం ఇవ్వాలని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ కోరారు. ఆదివారం నగరంలోని పట్టుశాలి భవనంలో సామాజిక తరగతికి చెందిన ప్రముఖులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం ఎస్ కన్వెన్షన్‌లో జరిగిన కాళింగ తరగతి సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపిలో చేరిన పలువురిని ఆయన అభినందించారు.

ప్రచారం చేస్తున్న గొండు శంకర్

నగరంలో ర్యాలీ...

టిడిపి అభ్యర్థి గొండు శంకర్ ఆధ్వర్యాన వినూత్న ఆలోచనతో నగరంలో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. నగరంలోని ఇఛ్ఛిపురం రైతు బజార్ జంక్షన్ నుంచి చిన్న బజార్, స్టేట్ బ్యాంకు, జిటి రోడ్డు మీదుగా ఏడురోడ్ల కూడలి వరకు కూటమి అభ్యర్థి గొండు శంకర్‌కు మద్దతుగా యువత విన్యాసంగా ర్యాలీ చేపట్టారు. నగర టిడిపి అధ్యక్షుడు మాదారపు వెంకటేష్, పరిశీలకులు చింతల రామకృష్ణ, వివిధ డివిజన్ ఇన్‌ఛార్జిలు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శంకర్‌ను కలిసిన టైలర్స్ అసోసియేషన్

కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్‌ను జిల్లా టైలర్స్ అసోసియేషన్ నాయకులు ఆదివారం కలిశారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయనకు వివరించారు. ఎన్నికల తర్వాత వారి సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు.

బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్

టిడిపితోనే అభివృద్ధి

ఎమ్మెల్యే బెందాళం అశోక్

ప్రజాశక్తి- కవిటి

టిడిపితోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. మండలంలోని మాణిక్యపురంలో ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రారంభమైన బైక్ ర్యాలీ బొరివంక, ఇద్దివానిపాలెం, కొత్తపాలెం, కవిటి, జల్లుపుట్టుగ, భైరిపురం, రాజపురం, అగ్గహేరం, శిలగాం, జాడపూడి, పండి దేవేంద్రనాథ్ వైసిపి నుంచి టిడిపిలోకి చేరారు. ఎమ్మెల్యే అశోక్ వీరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ విద్యాధికులైన ఆరింగి మధు, విశేష అనుభవం ఉన్న పండి దేవ్ పార్టీలో చేరడం శుభ పరిణామమని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయాన్ని ఎవరూ ఆపలేరని, ఇచ్చాపురం నియోజకవర్గం నుంచి ముచ్చటగా మూడోసారి గెలిచి ప్రజలకు మరింత సేవ చేస్తానని అన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు దాసరి రాజు, లోల్ల రాజేష్, బిజెపి కన్వీనర్ నిర్మలారెడ్డి, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జీడికి గిట్టుబాటు ధర కల్పిస్తాం

ప్రజాశక్తి- పలాస

ఉద్దాన ప్రాంతంలో జీడి పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతులకు అండగా ఉంటామని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీష హామీ ఇచ్చారు. మండలంలోని శానసం, మందస మండలం అంబుగాం గ్రామాల్లో ఆదివారం ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. బాబు షూరిటీ- భవిష్యత్ గ్యారెంటీ, చంద్రబాబు నాయుడు ఆమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్దాన ప్రాంతంలో డిఫెన్స్ అకాడమీ, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సిల్క్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి సీదిరి అప్పలరాజు హయాంలో వంశధార నీరు శివారు భూములకు సరఫరా చేయడంలో విఫలమయ్యారని ఆరోపించారు. టిడిపి, జనసేన, బిజెపి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మొదటి సంతకం మెగా డిఎస్‌పిపై చంద్రబాబు పెట్టనున్నారని తెలిపారు. వృద్ధులకు పింఛను రూ.4 వేలు ఇస్తామన్నారు. మహిళలకు ఆర్‌టిసిలో ఉచిత ప్రయాణం, రైతులకు రూ.20 వేలు పెట్టుబడి ఇస్తామని చెప్పారు. ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విశ్వరావు, మాజీ ఎంపిపి దల్లి లక్ష్మి, కుత్తం లక్ష్మణ్‌కుమార్, దువ్వాడ సంతోష్‌కుమార్, వంకల కూర్మారావు, దల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న గౌతు శిరీష

'దువ్వాడ' ఇంటింటా ప్రచారం

ప్రజాశక్తి- నందిగాం

మండలంలోని నర్సిపురం దేవలభద్ర, లఛ్ఛిదాసుపురం, దిమిలాడ, శివరాంపురం, సైలాడ పంచాయతీల్లో గడప గడపకు ఎన్నికల ప్రచారాన్ని వైసిపి టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ ఆదివారం నిర్వహించారు. ఈ ప్రచారంలో సిఎం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. మీకిచ్చిన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న దువ్వాడ శ్రీనివాస్‌ను, ఎంపీగా పోటీ చేస్తున్న పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నర్సిపురం సర్పంచ్ లచ్చయ్య, దేవలభద్ర పంచాయతీ సర్పాన భైరాగి, లఛ్ఛిదాసుపురం పంచాయతీలో మాదిన గోపాలకృష్ణ, హనుమంతురావు మధు, శివరాంపురం పంచాయతీలోని చిన్న జోగారావు, ప్రసాద్, సైలాడ పంచాయతీలో పిన్నింటి జయరాం, పిఎసిఎస్ అధ్యక్షులు

ప్రచారం చేస్తున్న శ్రీనివాస్

కురమాన బాలకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు తమిరి పొల్లుణరావు, జెసిఎస్ కన్వీనర్ జజ్జాడ జయరాం, ఎర్ర చక్రవర్తి, కింతలి ధర్మారావు, తమిరి బలరాం పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయాలి

మంత్రి అప్పలరాజు

ప్రజాశక్తి- పలాస

గత ఐదేళ్ల పాలనలో పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించానని, రోడ్ల విస్తరణ పనులు చేపట్టి మున్సిపాలిటీ రూపురేఖలు మార్చేశానని పశు సంవర్ధకశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 25, 29 వార్డుల్లో ఆదివారం ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే శరవేగంగా పలాస రైల్వే ఫ్లైఓవర్ పనులు జరుగుతున్నాయన్నారు. తనకు మరోసారి అవకాశం కల్పిస్తే పండి దేవేంద్రనాథ్ వైసిపి నుంచి టిడిపిలోకి చేరారు. ఎమ్మెల్యే అశోక్ వీరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ విద్యాధికులైన ఆరింగి మధు, విశేష అనుభవం ఉన్న పండి దేవ్ పార్టీలో చేరడం శుభ పరిణామమని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయాన్ని ఎవరూ ఆపలేరని, ఇచ్చాపురం నియోజకవర్గం నుంచి ముచ్చటగా మూడోసారి గెలిచి ప్రజలకు మరింత సేవ చేస్తానని అన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు దాసరి రాజు, లోల్ల రాజేష్, బిజెపి కన్వీనర్ నిర్మలారెడ్డి, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న మంత్రి అప్పలరాజు

పలాస-కాశీబుగ్గ జంట పట్టణాల్లో రైతు బజారు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో హనుమంతు వెంకటరావు, మల్లా భాస్కరరావు, వైస్సార్సీపి మీసాల సురేష్బాబు, బొర బుజ్జి, బడగల ఇల్లయ్య, శిష్ట గోపి, సనపల సింహాచలం, పైల వెంకటరావు, ఉంగా సాయికృష్ణ, దుర్గాశంకర్ పండా పాల్గొన్నారు.

విజయ ప్రచారం

ప్రజాశక్తి- కవిటి

ఇచ్ఛాపురం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ ప్రచారంలో జోరు పెంచారు. ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్, ఎమ్మెల్సీ నర్తు రామారావుతో కలిసి మండలంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. మండలంలోని బల్లిపుట్టుగ, లండారిపుట్టుగ, డి.జి.పుట్టుగ, భైరిపురం పంచాయతీలు, చండిపుట్టుగ గ్రామంలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో కలియతిరిగి తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. జెడ్‌పి చైర్‌పర్సన్‌గా ఇప్పటికే నియోజకవర్గ అభివృద్ధికి ఉదారంగా నిధులు కేటాయించినట్టు చెప్పారు. ఈసారి అవకాశమిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్, నియోజకవర్గ వైసిపి ముఖ్య నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న విజయ

కాంగ్రెస్‌తోనే గిరిజన గ్రామాల అభివృద్ధి

ప్రజాశక్తి- పలాస

కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందాయని, అన్ని గిరిజన ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పార్టీ పలాస అభ్యర్థి మజ్జి త్రినాథ్‌బాబు అన్నారు. మండలంలోని బ్రహ్మణతర్లా, బంటుకొత్తూరు, తర్లాకోట, కొరాపింగ్ తాళభద్ర, మహదేవపురం ప్రాంతాల్లో సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ ఆధ్వర్యాన ఆదివారం ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి, వైసిపి ప్రభుత్వాలు రాష్ట్రాన్ని సార్వనాశనం చేశాయన్నారు.ఎక్కడ చూసినా భూకబ్జాలు, అవినీతితో నిండిపోయిందన్నారు. అభివృద్ధిని పక్కన పెట్టి వారి స్వార్థం కోసమే రాజకీయాలు చేస్తున్నారే తప్ప ప్రజలకు ఎటువంటి సేవలు చేయడం లేదన్నారు. తనకు ఒక్క అవకాశం కల్పిస్తే కాశీబుగ్గ రైల్వే వంతెన పూర్తి చేస్తామన్నారు. జీడి రైతులకు అండగా నిలబడి జీడి మద్దతు ధర కల్పిస్తామన్నారు. కార్యక్రమంలోఆఫ్‌షోర్ పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. సిపిఐ నాయకులు చావర వేణుగోపాల్, గోర వాసుదేవరావు, శ్రీరంగం సురేష్, సిపెచ్.రవి, సాయికుమార్, పవన్‌లు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న త్రినాథ్‌బాబు

ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి మల్లేశ్వరరావు

కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వాలి

ప్రజాశక్తి- లావేరు

కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని ఎచ్చెర్ల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరిమజ్జి మల్లేశ్వరరావు కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మురపాక, చిన్నమురపాక, చిన్నయ్యపేట, కేసవరాయపాళెం తదితర పంచాయతీల్లో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని, హస్తం గుర్తుకు ఓట్లు వేయాలని కోరారు. తాను నియోజకవర్గ సమస్యలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉన్నానని, తనకు ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలన్నారు. రైతులకు తోటపల్లి, మడ్డువలస జలాశయాల నుంచి శివారు ఎకరా వరకు సాగునీరు అందేలా కృషి చేస్తానన్నారు. అలాగే డిగ్రీ కళాశాల మంజూరు, ఇంటింటికి తాగునీరు, రహదారుల ఏర్పాటు, నిరుద్యోగ యువతకు స్థానిక పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు వంటివి కల్పనకు కృషి చేస్తానని చెప్పారు. పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కిరణ్‌కుమార్

వైసిపి విజయానికి కష్టపడాలి

లావేరు: రాష్ట్రంలో మళ్లీ వైసిపి గెలిచి అధికారాన్ని చేపట్టడానికి నాయకులు, కార్యకర్తలు కీలక భూమిక పోషించాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రం లావేరులో నాయకులు, వాలంటీర్లు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మళ్లీ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందాలంటే వైసిపి రావాలని, జగన్మోహన్ రెడ్డి సిఎం అవ్వాలని ప్రతిఒక్కరికి చెప్పాలన్నారు. ప్రతిఒక్కరు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసేలా అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

మోకాలి కీహోల్ సర్జరీపై రాష్ట్ర సదస్సు

శ్రీకాకుళం అర్బన్: మోకాలి కీహోల్ సర్జరీలో అత్యంత ఆధునిక పద్ధతులు అందుబాటులోకి వచ్చాయని, దీనిపై రోగుల్లో అవగాహన కల్పించడం వైద్యుల బాధ్యతని ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ సునీల్ అప్పసంగి సూచించారు. ఆదివారం నగరంలోని రిమ్స్ వైద్య కళాశాలలో ఉన్న సర్వజనాసుపత్రిలో రెండు మోకాలి కీహోల్ సర్జరీలను ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటాచలంతో కలిసి నిర్వహించారు. ఈ సర్జరీలను ప్రత్యక్షంగా వైద్య నిపుణులు చూసేందుకు వీలుగా ఆస్పోమిడ్ టెర్మ సిఎంఇ -2024 పేరిట సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో ఆస్పత్రి సూపరెంటెండెంట్ డాక్టర్ స్వామినాయుడు, ఆర్థోపెడిక్ వైద్య విభాగాధిపతి డాక్టర్ ధర్మారావు, అనస్తీషియా వైద్య విభాగధిపతి డాక్టర్ ప్రకాష్, ఎస్ఎంసి పరిశీలకులు డాక్టర్ నాగేంద్ర నాయుడు, సిఎంఇ సెక్రటరీ డాక్టర్ పార్థ సారధి, 186 మంది వైద్యులు హాజరయ్యారు.

సదస్సులో పాల్గొన్న వైద్య నిపుణులు

మరో అవకాశం ఇవ్వండి

ప్రజాశక్తి- ఆమదాలవలస

సంక్షేమ పార్టీ వైసిపిని గెలిపించి ఆదరించాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం అన్నారు. ఆదివారం పట్టణంలోని 17వ వార్డు పూజారిపేటలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి రానున్న ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేందుకు ప్రభుత్వం రూ.1200 కోట్లను ఖర్చుపెట్టి 38 వేల పాఠశాలలను అభివృద్ధి చేయడం ఒక చరిత్ర అన్నారు. అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాలను తీసుకురావడం, నాడు నేడుతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు బొడ్డేపల్లి అజంతా కుమారి, దుంపల శ్యామలరావు, బొడ్డేపల్లి జోగారావు, బెండి నారాయణరావు, గురుగుబెల్లి శంకర్ పాల్గొన్నారు.

ఆమదాలవలస : కరపత్రాలను పంపిణీ చేస్తున్న తమ్మినేని

టిడిపిలో పలువురు చేరిక

మెళియాపుట్టి: మండలంలోని సుందరాడ పంచాయతీకి చెందిన వైసిపి సచివాలయ కన్వీనర్ శంకర్ బరోడా తన అనుచరులతో ఆదివారం టిడిపిలో చేరారు. వీరికి టిడిపి అభ్యర్థి మామిడి గోవిందరావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. తామంతా టిడిపి అమలు చేయుచున్న సూపర్ సిక్స్ పథకాలను నచ్చి పార్టీలో చేరుతున్నామన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి మామిడి గోవిందరావును, ఎంపీ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్ నాయుడు గెలుపునకు కృషి చేస్తామని అన్నారు. మండల టిడిపి మాజీ అధ్యక్షులు అనపాన రాజశేఖర్‌రెడ్డి, ఎంపిటిసి మాజీ సభ్యులు ఎస్.ఎల్లంనాయుడు పాల్గొన్నారు.

వైసిపి నాయకుల ప్రచారం

ఇచ్ఛాపురం : ఇంటింటికీ సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పాలన కావాలని మాజీ ఎమ్మెల్యే నరేష్ కుమార్ అగర్వాల్, సీడాప్ చైర్మన్ శ్యాంప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని టి.బరంపురం, కొత్తశాసనం, పాతశాసనం గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం చేశారు. మళ్లీ జగన్ ప్రభుత్వం వస్తేనే సంక్షేమ పథకాలు అమలవుతాయని అన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు నర్తు నరేంద్ర యాదవ్, ఎంపిపి బోర పుష్ప, జెడ్‌పిటిసి ఉప్పాడ నారాయణమ్మ, కె.మోహనరావు, కారింగా త్రినాథ్ పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి- రణస్థలం

మండలంలోని కొచ్చెర్ల గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. రణస్థలం మండల కేంద్రంలో ఉన్న సూర్య ఆస్పత్రి వైద్య నిపుణులు డాక్టర్ ఇడదాసుల యశ్వంత్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్ని వయసుల వారికి, చిన్న పిల్లల్లో అన్ని రకాల వ్యాధులకు చికిత్స చేయబడునని వెల్లడించారు. తీవ్రమైన ఎండలు సందర్భంగా వాతావరణంలో వచ్చే మార్పుల వలన పిల్లల్లో అనేక వ్యాధులు సంభవించవచ్చన్నారు. ముఖ్యంగా ఎండలు పెరగడం వలన పిల్లలు త్వరగా డీ హైడ్రేషన్‌లోకి వెళ్లే అవకాశం ఉంటుందన్నారు. పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. వాంతులు, విరేచనాలు అయ్యే అవకాశాలు ఉంటాయాని, దగ్గు, జలుబు వచ్చిన మెడికల్ షాప్‌లకు వెళ్లి మందులు తెచ్చుకోకుండా

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు యశ్వంత్

వైద్యులను సంప్రదించాలన్నారు. ప్రజలు దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అందరూ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బాగుంటుందని, ఆరోగ్యం పట్ల ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. ఆస్పత్రి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ఆదరించండి... అండగా ఉంటా

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

కళింగ సామాజికవర్గ అభివృద్ధికి సహకరిస్తానని, తనకు ఈ ఎన్నికల్లో ఆదరించి అండగా నిలవాలని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ అభ్యర్థించారు. నగరంలోని ఎస్ కన్వెన్షన్‌లో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడి వేణుగోపాలం ఆధ్వర్యాన కళింగ సామాజిక తరగతి నాయకులతో ఆత్మీయ కలయిక కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో బలమైన సామాజిక తరగతి కళింగ సామాజిక తరగతని, టిడిపి ఆవిర్భావం నుంచి పార్టీ ఉన్నతికి జిల్లాలో ప్రాతినిద్యం వహిస్తున్నారని గుర్తు

మాట్లాడుతున్న గొండు శంకర్

చేశారు. ఈసారి ఎన్నికల్లో తనకు, ఎంపీ రామ్మోహన్ నాయుడుకి అండగా నిలవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బిజెపి నేత పైడి రాజారావు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న అన్నాజీరావు

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

ప్రజాశక్తి- ఆమదాలవలస

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి ఫలాలు పేద ప్రజలకు సాధ్యమని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సనపల అన్నాజీరావు అన్నారు. ఆదివారం మండలంలోని కొర్లకోటలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు చేయబోయే అభివృద్ధి పనులు, సంక్షేమంపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి పాలకుల అసమర్థ పాలనను తరిమికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇప్పుడున్న నేతలు దోచుకోవడం, దాచుకోవడం, పంచుకోవడం తప్ప ప్రజలకు ఎటువంటి సేవ చేయడం లేదని ఎద్దేవా చేసారు. ప్రజా సేవకులుగా వచ్చి తమ స్వార్థం కోసం పదవులను వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. రానున్న ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేడాడ పరమేశ్వర రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిత్యావసర సరుకుల ధరలు తగ్గించి ప్రజా ప్రభుత్వాన్ని తీసుకొస్తుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లఖినేని నారాయణరావు, బొత్స వెంకట రమణ, మాజీ ఎంపిటిసి చిగురుపల్లి సింహాచలం, పోలినాయుడు, దాలయ్య, సనపల వాసుదేవరావు, అప్పారావు, నర్సింగరావు, లఖినేని సునీల్ పాల్గొన్నారు.

చిత్రలేఖనం పోటీల్లో విజేతగా కావ్య

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జాతీయ స్థాయి ఇంటాక్ చిత్ర లేఖనం పోటీల్లో ప్రాంతీయ విజేతగా న్యూసెంట్రల్ స్కూల్ విద్యార్థిని పి.కావ్య నిలిచింది. ఈ ఏడాది న్యూఢిల్లీ ఇంటాక్ ఆధ్వర్యాన నిర్వహించిన ఈ పోటీల్లో మై మాన్యుమెంట్స్ సెర్చ్ అనే అంశంపై చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ఇంటాక్ శ్రీకాకుళం చాప్టర్ ప్రాంతీయ అవార్డ్‌ను గెలుచుకుంది. జాతీయ స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో 101 ఇంటాక్ చాప్టర్‌లు పాల్గొన్నాయి. ఈ అవార్డును ఆమె దక్కించుకుంది. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ శ్రీకాంత్, ఇంటాక్ కన్వీనర్ నూక సన్యాసిరావు, వావిల పల్లి జగన్నాథనాయుడు, మోహన్ అభినందించారు.

'కుప్పిలి'కి ఉత్తమ కవితా పురస్కారం

ఆమదాలవలస: పట్టణానికి చెందిన కుప్పిలి వెంకట రాజారావుకు రాష్ట్రస్థాయి ఉత్తమ కవితా పురస్కారం వరించింది. రాజ మహేంద్రవరానికి చెందిన సాహితీ గోదావరి సంస్థ నిర్వహించిన కవితల పోటీల్లో 110 మంది పాల్గొనగా, రాజారావు రచించిన 'గొంతులో అపశృతి' కవితకు రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి పురస్కారాన్ని ఉగాది కవి కోకిల పుస్తకం, జ్ఞాపిక, ప్రశంసా పత్రం, నగదు బహుమతితో సంస్థ అధ్యక్షులు డాక్టర్ ర్యాలీ శ్రీనివాసు సత్కరించారు. రాజమహేంద్రవరంలో కంబాల చెరువు జంక్షన్ వద్ద కోదండరామ ఆలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.

అరుణోదయ రామారావుకు నివాళి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

మతోన్మాద ఫాసిజానికి వ్యతిరేకంగా సమరశీల విప్లవ సాంస్కృతికోద్యమాన్ని బలోపేతం చేయడమే అరుణోదయ రామారావుకు అందించే నివాళి అని అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్ అన్నారు. ఆదివారం నగరంలోని న్యూ డెమోక్రసీ జిల్లా కార్యాలయంలో రామారావు ఐదవవర్ధంతి సభ జరిగింది. ముందుగా ఆయన చిత్ర పటానికి నివాళ్లర్పించారు. అనంతరం జరిగిన స్మారక సభలో ఆయన హాజరై మాట్లాడుతూ విప్లవ సాంస్కృతికోద్యమంలో ఆయన కృషి చిరస్మరణీయమన్నారు. పాలకవర్గాల హిందుత్వ ఫాసిస్టు మూక, ప్రజలపై సాంస్కృతిక దాడికి పాల్పడుతున్నాయన్నారు. ఆర్ఎస్ఎస్, బిజెపి హిందూత్వ శక్తులు సాగిస్తున్న ఫాసిస్ట్ దాడిని సాంస్కృతికంగా ప్రజలు ప్రతిఘటించాలన్నారు. సభలో సిపిఐ యం.యల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్, ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గాశి గణేష్, సవళాపురం కృష్ణవేణి, సార జగన్, అన్నెపు మురళి, రాజు, అప్పన్నమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
సోమవారం
6 మే, 2024
7

రోడ్డు ఇలా... వెళ్లేదెలా..?

రాళ్లు తేలిన ఉయ్యాలపేట రోడ్డు

రాళ్లు తేలడంతో అవస్థలు పడుతున్న వాహనదారులు

ప్రజాశక్తి- నౌపడ

సంతబొమ్మాళి మండలంలోని సీతానగరం నుంచి నందిగాం మండలం ఉయ్యాలపేటకు వెళ్లే రహదారి ప్రమాదకరంగా మారింది. సుమారు రెండున్నర కిలోమీటర్లు ఉన్న ఈ రహదారికి సిసి రోడ్లు నిర్మాణానికి రూ.1.20 కోట్లు నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు పనులూ మొదలయ్యాయి. ఎన్నో ఏళ్లుగా పడుతున్న రహదారి కష్టాలు తీరుతాయని ఎదురు చూసిన ఉయ్యాలపేట, నాయుడుపేట వాసుల ఆనందం అంతలోనే కలగా మిగిలిపోయింది. సదరు కాంట్రాక్టర్ రహదారిని చదును చేసి మెటల్ రాళ్లు వేసి వదిలేశారు. దాదాపు రెండేళ్లు గడుస్తున్నా ఇప్పటికీ ఎక్కడి పని అక్కడే నిలిచిపోయింది. అనంతరం రెండు కిలోమీటర్లు మేర రాళ్లు తేలిపోయాయి. పనులు ముందుకు సాగకపోవడంతో ఉయ్యాలపేట, నాయుడుపేట, సీతానగరం గ్రామస్తులు ఈ మార్గంలో ప్రయాణించేందుకు నానా అవస్థలు పడుతున్నారు. వాహనదారులు ప్రమాద బారిన ఘటనలూ ఉన్నాయి. ఇటీవల ఓ మహిళ ఉపాధ్యాయులు ద్విచక్ర వాహనం వెళ్తూ... బోల్తా పడి చెయ్యి విరిగిపోయింది. మరో యువకుడికి వాహనం బోల్తా పడి ఒళ్లంతా గాయాలయ్యాయి. తరచూ ద్విచక్ర వాహనదారులు రాళ్లపై జారి పడుతుండడంతో స్థానికులు ఈ మార్గంలో ప్రయాణించేందుకు భయపడుతున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్బీ అధికారులు స్పందించి పనులు పూర్తి చేయాలని స్థానికులు మధు, గురుమూర్తి, నౌపడ-2 ఎంపిటిసి సుధాకర్ కోరుతున్నారు.

ప్రచారం చేస్తున్న శ్రీదేవి

మంత్రి సతీమణి ప్రచారం

పలాస : ఒక్కసారి ఎమ్మెల్యేగా, మంత్రిగా పదవులు చేపట్టి నియోజకవర్గాన్ని తన భర్త డాక్టర్ సీదిరి అప్పలరాజు ఎంతో అభివృద్ధి చేశారని, మరో అవకాశ మిస్తే మరింత అభివృద్ధి చేస్తారని ఆయన సతీమణి సీదిరి శ్రీదేవి అన్నారు. మండలంలోని కొండలోగాం పంచాయతీలో కోయిడూరు, గోపుటూరు, తమరై, గడ్డూరు, చాపరాయి, పట్టులోగాం, జెన్నాయివీధి, చింతచెట్టువీధి, కరియాపల్లి, బొడ్డచెట్టువీధి, ఇంద్రాద్రివీధి తదితర గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి హయాంలో గిరిజన గ్రామాలకు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. ఎన్నికల్లో తన భర్త అప్పలరాజును గెలిపిస్తే గిరిజనులకు మరింత సేవ చేస్తారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

దాడి అమానుషం

టెక్కలి : టెక్కలి ఈనాడు విలేకరి వట్టి కూళ్ల కీర్తికుమార్పై కానిస్టేబుల్ గోపాలం దాడి చేయడం అమానుషమని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బోకర నారాయణరావు ఒక ప్రకటనలో ఖండించారు. డిగ్రీ కళాశాల వద్ద జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఎన్నికల ప్రక్రియలో విధులు నిర్వర్తిస్తున్న పాత్రికేయులపై కానిస్టేబుల్ వ్యవహరించిన శైలి సభ్య సమాజానికి తలవంపు అని అన్నారు. పత్రికా స్వేచ్ఛకూ సంకేళ్లు వేసేవిధంగా ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవహారశైలి ఖండించదగ్గ విషయమన్నారు. పాత్రికేయునిపై జరిగిన దాడి అప్రజాస్వామికమని, దీనిని ప్రతిఒక్కరూ ఖండించాలని కోరారు.

వైసిపి నాయకుల ప్రచారం

వజ్రపుకొత్తూరు: మండలంలోని గోవిందపూర్, పాతటెక్కలి, అమలపాడు, పళ్లిపూరు పంచాయతీల్లో వైసిపి నాయకులు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సిఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఎమ్మెల్యే అప్పలరాజు, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పాలిన ఉమామహేశ్వరరావు, సర్పంచ్లు తుంగాన సుశీల, దున్న బాలరాజు, భాస్కరరావు, అనిల్ పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు

జీడికి గిట్టుబాటు ధర ప్రకటించాలి

ప్రజాశక్తి- పలాస

కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యానికి ఉత్తరాంధ్ర ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని, రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో పాటు ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు విమలక్క డిమాండ్ చేశారు. మండలంలోని బొడ్డుపాడులో జన చైతన్యయాత్ర ఆదివారం రాత్రితో ముగిసింది. ముందుగా మండలంలోని లొత్తూరు ప్రాంతం పెదగంతరులో కుమారన్న స్థూపం వద్ద నివాళ్లర్పించారు.

అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. బొడ్డుపాడు సభలో మాట్లాడుతూ ఉద్దాన ప్రాంతంలో జీడి పంటకు మద్దతు ధర లేక రైతులు అవస్థలు పడుతున్నా పాలక పక్షాలు ఎందుకు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ప్రజల సమస్యలపై పోరాటం బొడ్డుపాడు నుంచే మొదలైందన్నారు. ప్రజలను మోసం

ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

చేస్తున్న బూర్జువా పార్టీలకు ఓట్లు వేయవద్దని, ప్రజల సమస్యల కోసం పోరాటం చేస్తున్న పార్టీలకు ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య కరీం బాష, పిఒడబ్ల్యు (స్త్రీ-విముక్తి) నాయకులు సుజ్ఞానమ్మ, జ్యోతి, పిడిఎస్యు నాయకులు కె.సతీష్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కృష్ణ, సుధాకర్, తామడ త్రిలోచనరావు, తామడ క్రాంతి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీనివాస్

జగన్తోనే సంక్షేమం

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

సిఎం జగన్మోహన్రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని వైసిపి ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్, ఎమ్మెల్యే లభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్లు అన్నారు. కోటబొమ్మాళి వంశధార విద్యా సంస్థల ఆవరణలో టెక్కలి నియోజకవర్గ వెలమ సామాజిక తరగతుల కుటుంబ సభ్యులతో ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ చంద్రబాబు ఆచరణకు సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. అందుకే కూటమిలో ఉన్న బిజెపి ఈ సంక్షేమ పథకాలకు, తమకు ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పిందని అన్నారు. తమను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు దుబ్బ వెంకటరావు, నేతింటి అప్పలస్వామి, పొన్నాన మోహనరావు, దుంగ శిమ్మన్న, నేతింటి సింహాచలం, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలువురు చేరిక

మండలంలోని పాకివలసకు టిడిపి నాయకులు ముద్ద రామదాసు, ఇద్దుబోయిన నారాయణ, చింతల పెంటయ్య, ఉర్జాన లచ్చుమయ్య, దేవాది కృష్ణారావు, వంజరాపు మల్లేస్లతో పాటు 50 కుటుంబాలు చేరాయి. వీరికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో చింతాడ అనిరుద్రుడు, చుక్కా లోకనాథం, తోట సింహాచలం, దండాసి సింహాచలం, హనుమంతు దాలయ్య తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి- పలాస

మండలంలోని కేదారిపురం గ్రామస్తులు టిడిపిలోకి చేరారు. వీరికి స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్న చౌదరి సమక్షంలో ఆదివారం చేరారు. వారికి టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో వాలంటీర్లు బాడసింగి భాస్కరరావు, సురేష్, పాడి కేశవరావు, పిన్నింటి వెంకటేశం, లక్ష్మణరావు, సూర్యారావు, రామారావు, హరినాథ్, ప్రేమ్కుమార్, కృష్ణారావు, మాధవరావు, వినోద్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి మాజీ సభ్యులు పాడినారాయణ, పాడి గణేష్, పాడి దుర్యోధన, భీమారావు, కృష్ణారావు, సిసింద్రి, కొల్లి కుమార్, చక్రి పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో వెంకన్న చౌదరి

పార్టీలో చేరిన వారితో వైసిపి నాయకులు

వైసిపిలో చేరికలు

ప్రజాశక్తి- కవిటి

ఇచ్ఛాపురం నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త, ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు సమక్షంలో మండలంలోని లండారిపుట్టుగ పంచాయతీ కొండిపుట్టుగ గ్రామస్తులు ఆదివారం వైసిపిలోకి చేరారు. చేరిన వారిలో కర్రయ్య, కంచిలి టౌన్కు చెందిన జి.జోగారావు, కేశవరావు, నారాయణ, మురళి, రమేష్, సారధి, హరికృష్ణ, ఆనంద్, భీమయ్య, సీతయ్య, దేవేంద్ర, కృష్ణారావు, ధర్మారావు, రామారావు, శివకుమార్తో పాటు సుమారు 50 కుటుంబాలు ఉన్నాయి. వీరిని పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వీరు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నరేష్ కుమార్ అగర్వాల్, సీడాప్ చైర్మన్ శాడి శ్యాంప్రసాద్రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, స్వచ్ఛ భారత్ కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణ రౌలో, ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్, వైస్ ఎంపిపి పూడి నేతాజీ పాల్గొన్నారు.

చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న రాజారావు

రామారావుకు నివాళి

ప్రజాశక్తి- పలాస

మండలంలోని మాకన్నపల్లిలో అరుణోదయ సాంస్కృతిక సమైక్య పూర్వ రాష్ట్ర అధ్యక్షులు, ప్రజా గాయకులు అరుణోదయ రామారావు వర్ధంతి వేడుకలను ఆదివారం నిర్వహించారు. ప్రజా రచయితలు వంకల రాజారావు, కుత్తుం వినోద్ కుమార్ ఆధ్వర్యాన ఆదివారం ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా గాయకులు సైని మోహనరావు, పోతనపల్లి వెంకటేష్ విప్లవ గీతాలను ఆలపించారు. అనంతరం నిర్వహించిన సభలో వంకల రాజారావు మాట్లాడుతూ రామారావు మరణం విప్లవ ప్రజా సంస్కృతిక రంగానికి తీరని లోటన్నారు. కార్యక్రమంలో కుత్తుం ధర్మారావు, బత్తిని మోహనరావు, సైని సింహాద్రి, పి.పార్వతి, ఎస్.కళావతి, ఎం.అశోక్కుమార్ పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న భైరాగినాయుడు

'ఎంజిఆర్'కు మద్దతుగా ప్రచారం

ప్రజాశక్తి- కొత్తూరు

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మామిడి గోవిందరావుకు మద్దతుగా టిడిపి నాయకులు, గురండి ఎంపిటిసి అగతముడి భైరాగినాయుడు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలోని అల్లువీధి, ఎస్సి వీధి, మేదరవీధి, బాపన వీధుల్లో ఇంటింటికీ వెళ్లి గోవిందరావును, కింజరాపు రామ్మోహన్ నాయుడులను గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం టిడిపి అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. కార్యక్రమంలో అగతముడి అరుణ్ కుమార్, ఎంపిటిసి తొంపల నాగమణి, తిరుపతిరావు, పి.కులశేఖర్ ఆళ్వార్, అమర్, చోడవరపు జోగినాయుడు, లోకేష్, జి.మహేష్బాబు పాల్గొన్నారు.

అరసవల్లి ఆదాయం రూ.4.85 లక్షలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

చైత్ర మాసం చివరి ఆదివారం కావడంతో అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయానికి రద్దీ పెరిగింది. దీంతో ఆదివారం ఒక్కరోజు రూ.4.85 లక్షల మేర ఆదాయం సమకూరిందని ఆలయ ఇఒ చంద్రశేఖర్ తెలిపారు. టిక్కెట్ల విక్రయాల ద్వారా రూ.2,00,800, విరాళాల రూపంలో రూ.65,858, ప్రసాదాల విక్రయాల ద్వారా రూ.2,18,715 ఆదాయం సమకూరినట్టు చంద్రశేఖర్ తెలిపారు.

అనుష్క తల్లిదండ్రులకు నగదు అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

చిన్నారికి ఆర్థికసాయం

ప్రజాశక్తి- లావేరు

మండల కేంద్రం లావేరులో సెగిడివీధికి చెందిన చిన్నారి మెండ అనుష్క లుకెమియా వ్యాధి బారిన పడింది. పేద కుటుంబం కావటంతో రూ. 6 లక్షలు వైద్యానికి ఖర్చవుతుందని వైద్యులు చెప్పడంతో తాము బతకటానికే ఇబ్బందులు పడుతున్న తల్లిదండ్రులు రూ.6 లక్షలు ఎక్కడ నుంచి వస్తాయని ఆందోళన చెందుతున్నారు. విషయం తెలుసుకున్న సహాయం చేస్తున్న హృదయలు ఫౌండేషన్ బృందం సభ్యులు ఆదివారం చిన్నారి ఇంటికి వెళ్లి తమవంతు సాయంగా రూ.పదివేలు నగదును చిన్నారి తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు స్పందించి చిన్నారి జీవితాన్ని కాపాడే విషయంలో చిన్నారికి అండగా ఉండాలని, చిన్నారి వ్యాధి నుంచి కొలుకొనేలా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

తూర్పు కాపులకు ప్రాధాన్యం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

తూర్పుకాపు సామాజిక తరగతి సంక్షేమం టిడిపి, జనసేనతోనే సాధ్యమని, టిడిపి జిల్లా అధ్యక్షుడు కలమట వెంకట రమణ, జనసేన జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్‌లు అన్నారు. ఆదివారం నగరంలోని ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో తూర్పుకాపు సంఘం ఆధ్వర్యాన రెండు పార్టీల జిల్లా అధ్యక్షులుగా ఉన్న తూర్పుకాపు ప్రతినిధులను సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సామజిక తరగతి ఆత్మీయ కలయిక కార్యక్రమంలో వారితో పాటు టిడిపి శ్రీకాకుళం అభ్యర్థి గొండు శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తరంధ్రాలో బలమైన సామాజిక తరగతుల్లో తూర్పుకాపు సామాజిక తరగతి ఒకటన్నారు. గతంలో టిడిపి హయాంలో తూర్పు కాపుల ఆర్థిక, సామాజిక ఎదుగుదలకు ఎంతగానో కృషి జరిగిందన్నారు. తూర్పుకాపు నేతలంతా ఎన్‌డిఎకు మద్దతు తెలపాలని కోరారు. నియోజకవర్గంలో ఎంపీగా కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యేగా గొండు శంకర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పాండ్రంకి రమేష్, మాజీ కౌన్సిలర్ కెల్ల కొండబాబు, పాండ్రంకి అశోక్, వాళ్ళ కిరణ్, కెల్ల చిన్ని, దూబ బాల, మామిడి విష్ణు, లుకాలపు రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంఘీభావం తెలుపుతున్న తూర్పు కాపు నాయకులు

ఎడారులను తలపిస్తున్న చెరువులు

నీటిఎద్దడితో విలవిల్లాడుతున్న మూగజీవాలు

లక్కుపురంలో ఎండిపోయిన చెరువులో బురదనీరు తాగుతున్న ఆవు

ప్రజాశక్తి- బూర్జ

భానుడు భగభగమంటూ తన విశ్వరూపాన్ని చూపిస్తున్నాడు. ఎన్నడూ లేని విధంగా అధిక ఉష్ణోగ్రతలు ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారు. ఒకవైపు ప్రచండమైన ఎండలతో ప్రజలు బెంబేలెత్తి పోతున్నారు. ఉదయం 9 గంటల నుంచే ఉష్ణోగ్రతలు అధికస్థాయికి చేరుకుంటున్నాయి. దీంతో ప్రజలందరూ ఇంటికే పరిమితం అవుతున్నారు. మరోవైపు వడ గాల్పులకు తట్టుకోలేక ఉపశమనం కోసం చెట్టు నీడకు పరుగులు తీస్తున్నారు. ముఖ్యంగా మండలంలో సుమారు 220 తాగునీటి, సాగునీటి చెరువులు ఉన్నట్లు గణాంకాలు చెప్తున్నాయి. అయితే ప్రస్తుతం 140 చెరువుల వరకు పూర్తిగా ఎండి పోయాయని మండల ప్రజలు చెబుతున్నారు. మండలంలోని చీడివలస, కొల్లివలస, నీలంపేట, అన్నంపేట, లక్కుపురం, యుపిపేట, తోటవాడ తదితర గ్రామాల్లోని చెరువులు పూర్తిగా ఎండిపోయాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఎండలు అధికంగా ఉండడంతో తాగునీటి చెరువులు పూర్తిగా ఎండిపోయాయని దీంతో తమకు తాగునీటి కష్టాలు మొదలయ్యాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీస అవసరాలు తీర్చుకునేందుకు కూడా గుక్కెడు నీరు కరువైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మూగజీవాలకు నిలువు నీడలేక, తాగునీరు అందక ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయని తెలిపారు. మూగజీవాలు నీటిఎద్దడితో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. మరోవైపు తీవ్రమైన ఎండలను తట్టుకోలేక మృత్యువాత పడుతున్నాయి. మూగజీవాల పరిరక్షణ కోసం, వాటి దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వం ప్రత్యమ్మయ చర్యలు చేపట్టాలని, మూగజీవాల రక్షణకు శ్రద్ధ చూపాలని, ముఖ్యంగా ప్రజల అవసరాల కోసం తాగునీటిని సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

కొల్లివలస జంక్షన్‌లో పెద్దచెరువు వద్ద నీటి కోసం వెళ్తున్న గొర్రెలమంద

కురుంపేట సమీపంలో ఎండవేడిమికి చెట్టునీడలో ఉన్న ఆవులు

జగన్ పాలనంతా అరాచకమే

ఎంపీ రామ్మోహన్ నాయుడు

ప్రజాశక్తి- పొందూరు

సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అరాచకమే తప్ప అభివృద్ధి ఎక్కడా లేదని శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి కూన రవికుమార్‌లు అన్నారు. మండలం బురిడికంచరాం, లోలుగు, రాపాక, దళ్లవలస, తోలాపి, ఖాజీపేట, అచ్చిపోవలస గ్రామాల్లో ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో జగన్‌మోహన్ రెడ్డి మెగా డిఎస్సి, జాబ్ క్యాలెండర్, లక్షల ఉద్యోగాలు అంటూ ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కి యువత గొంతు కోసి వారి జీవితాన్ని నాశనం చేశారన్నారు. అలాగే రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాన్ని ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులు బనాయించారన్నారు. మహిళలకు ఆర్థిక చేయూతను ఇచ్చేందుకు చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాలను ప్రారంభించారని, జగన్‌మోహన్‌రెడ్డి రాజధాని లేని రాష్ట్రంగా మిగిల్చారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే రాజధాని నిర్మాణంతో పాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించడం, మెగా డిఎస్సిపైనే తొలి సంతకం చంద్రబాబునాయుడు చేస్తారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసి యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు వంటి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామన్నారు. సొంత చెల్లెళ్లకు న్యాయం చేయలేని వ్యక్తి రాష్ట్ర ప్రజలకు ఏమి న్యాయం చేస్తారో ప్రజలు గ్రహించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, నియోజకవర్గం జనసేన ఇన్‌ఛార్జి పేడాడ రామ్మోహన్, మాజీ ఎంపిపి కోళ్ల అప్పలనాయుడు, టిడిపి మండల అధ్యక్షుడు చిగిలిపల్లి రామ్మోహన్, జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు, జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ లోలుగు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఆమదాలవలస: మండలంలోని అక్కివరం, తోటాడ, వంజంగిపేట, వంజంగి, బొమ్మిడాలపేట, కొండపేట గ్రామాల్లో ఎంపీ అభ్యర్థి రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి కూన రవికుమార్‌లు టిడిపి శంఖారావం కార్యక్రమంలో భాగంగా రోడ్‌షో, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పేడాడ రామ్మోహన రావు, సూరపు నాయుడు, మెట్ట సుజాత, మెండ దాసు నాయుడు, బెండి రాము, బాలకృష్ణ, సర్పంచ్ పైడి లక్ష్మి, ఎండ అప్పల నాయుడు, తమ్మినేని చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పొందూరు : మాట్లాడుతున్న రామ్మోహన్ నాయుడు

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగరంలోని విశాఖ ఎ కాలనీలో ఉన్న టిడిపి కార్యాల యంలో ఆదివారం పలువురు ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ సమక్షంలో పార్టీలో చేరారు. గార మండలం తోణంగికి చెందిన తోనంగి వేణు, గొండు శ్రీను, ఎర్రంరెడ్డి, ఒమరవెల్లి చిన్న, గోవింద రెడ్డిల ఆధ్వర్యాన రజక తరగతికి చెందిన 50 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. అలాగే గార మండలం అంపోలు పంచాయతీ చల్లపేటకు చెందిన పలువురు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా గొండు శంకర్ మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రజలు తీవ్రంగా నష్ట పోయారని, అనేక సామాజిక తరగతులు, వృత్తి పనివార్లకు పని లేకుండా చేశారన్నారు. మరోవైపు ధరల నియంత్రణ లేక సామాన్య, మధ్య తరగతి కుటుంబాలు నిత్యావసర సరుకులు సైతం కొనుక్కోలేని స్థితి కల్పించా రన్నారు. పన్నుల పేరుతో కుల వృత్తులపై దాడి చేశారన్నారు. టిడిపి నాయకులు గొండు వెంకట రమణ మూర్తి, కొంక్యాన ఆదినారాయణ పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారితో గొండు శంకర్

టిడిపిలో చేరిన దాస్యం బ్రదర్స్

నగరంలోని మొండేటి వీధికి చెందిన దాస్యం బ్రదర్స్ ఆదివారం టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా దాస్యం నాని మాట్లాడుతూ 26 ఏళ్లుగా కాంగ్రెస్‌లోను, తరువాత వైసిపిలో మంత్రి ధర్మాన వెంటే నడిచామని, డివిజన్‌లో ఏసమస్యను ఆయన దృష్టికి తీసుకువెళ్లినా పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికంగా ప్రజలకు ముఖం చూపించుకునే ధైర్యం కోల్పోయే స్థితికి చేరుకున్నామన్నారు. ఈ పరిస్థితిలో చంద్రబాబుతోనే అభివృద్ధి జరుగు తుందని నమ్మకంతో పార్టీలో చేరినట్టు తెలిపారు. నగర టిడిపి అధ్యక్షులు మాదారపు వెంకటేష్, డివిజన ఇన్‌ఛార్జి రోణంకి కళ్యాణ్, ఆంధవరపు శ్రీను, రవి, పూర్ణచంద్ర, బసవ రాజు, సాయి లక్ష్మి, గొల్లపల్లి లక్ష్మి పాల్గొన్నారు.

ఇదేనా చి(చె)త్తశుద్ధి..!

ప్రజాశక్తి- పొందూరు

రహదారి పక్కన అధ్వానంగా పేరుకుపోయిన చెత్తాచెదారాలు కనిపిస్తున్న దృశ్యం పొందూరు మండలం కనిమెట్ట గ్రామంలోనిది. ప్రభుత్వాలు పారిశుధ్య నిర్వాహణకు పెద్దపీట వేస్తామని, చెత్త సంపద కేంద్రాలను నిర్మించి తడి, పొడి చెత్తలను వేరు చేసి ఎరువులుగా తయారుచేసి పంటలకు వినియోగించనున్నట్లు చెబుతున్నాయే తప్పా ఆచరణీయం కానరావడం లేదు. మండలంలో ఏ గ్రామ పొలిమేరల్లో చూసినా ఈ విధంగా రహదారులు చెత్తా చెదారాలతో దర్శనమిస్తున్నాయి. పంచాయతీల్లో పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడంతో రహదారి వెంబడి చెత్తకుప్పలు పేరుకు పోతున్నాయి. దీంతో సమీపంలో నివశించే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దుర్వాసనతో పాటు, అంటు రోగాలు ప్రభలే అవకాశం ఉందంటూ ఆయా గ్రామాల్లో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి రహదారుల వెంబడి చెత్తాచెదారాలు లేకుండా పారిశుధ్యాన్ని మెరుగు పర్చేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కనిమెట్ట వద్ద రహదారి పక్కన పేరుకుపోయిన చెత్తా చెదారాలు